1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

కల్లు కాంపౌండ్‌లో పిల్లలు కనిపిస్తే యజమానులపై కేసులు

- జిల్లా ఎస్పీ చైతన్య రెడ్డి



నవతెలంగాణ-కామారెడ్డి

కల్లు దుఖానంలోకి 18 ఏళ్ల వయసు లోపు పిల్లలని ఎట్టి పరిస్థితిలో రానీయొద్దని, వారికి కల్లు విక్రయించొద్దని అతిక్రమిస్తే కల్లుబట్టి యజమానిపై కేసు నమోదు చేస్తామని ఎస్పీ చైతన్యరెడ్డి హెచ్చరించారు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏరియాలో ఉన్న అన్ని కల్లు కాంపౌండ్‌ల యజమానులను పిలిచి మంగళవారం కామారెడ్డి పట్టణ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ కళ్ళు దుకాణాల యజమానులకు కొన్ని సూచనలు ఇచ్చారు. ప్రతి కల్లు దుఖానంలో కనీసం 6 సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ సమావేశానికి కామారెడ్డి పట్టణ, ఇతర మండలాల నుండి వివిధ కల్లు కాంపౌండ్ ల యజమానులు హాజరైయ్యారు.

33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ పనుల పరిశీలన



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి -1 సబ్ స్టేషన్ నుండి కాకతీయ నగర్ కాలనీ సబ్ స్టేషన్ వరకు నిర్మాణంలో ఉన్న 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ పనులను కామారెడ్డి సూపరింటెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ మంగళవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇంటర్ లింకింగ్ లైన్ పూర్తయిన తరువాత 33 కెవి చిన్న మల్లారెడ్డి ఫీడర్‌పై ఉన్న ఓవర్‌లోడ్ సమస్య తగ్గి, హౌసింగ్ బోర్డ్ సబ్ స్టేషన్, నరసన్నపల్లి, చిన్న మల్లారెడ్డి, రాజంపేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మరింత స్థిరమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు. అదనంగా, కాకతీయ నగర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాటుకు వీలు కలుగుతుంది. ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన శ్రవణ్ కుమార్ , సంబంధిత ఏ డి ఈ కామారెడ్డి టౌన్, ఏఈ కామారెడ్డి టౌన్-2 అధికారులను, పనులను ఒక్క వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- రేపే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్
- ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఇరు జిల్లాల అధికార యంత్రాంగం
- పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు
- ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని అధికారుల సూచన

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు

	నిజామాబాద్	కామారెడ్డి
పట్టభద్రుల ఓటర్లు	31,571	16,410
పోలింగ్ కేంద్రాలు	48	29
టీచర్‌ల ఓటర్లు	3751	2011
పోలింగ్ కేంద్రాలు	33	25



కామారెడ్డిలో పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఇరు జిల్లాలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. మండల కేంద్రాలతో పాటు ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా మున్సిపాల్టీల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి నిజామాబాద్ జిల్లాలో 31,571 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 3751 మంది ఉన్నారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 48 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 33 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మొత్తం 81 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. అదే విధంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో నియోజకవర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించూకోనున్నారు.

నిజామాబాద్‌సిటీ : ఈ నెల 27న జరిగే శాసన మండలి ఎన్నికల పోలింగ్ కోసం నిజామాబాద్ జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 31,571 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 3751 మంది ఉన్నారని వివరించారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 48 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 33 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మట్టం 81 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 33 మండల కేంద్రాలతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కోసం ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు దాదాపు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 81 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించినట్టు తెలపారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చనున్నట్టు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిమితి లేనప్పటికీ, ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభా లకు లోనుకా కుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల విధులు కేటాయిం చబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియో గించు కునేందుకు వీలుగా మంగళవారం కలెక్టరేట్ లో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జరిపించామని వివరించారు.

కామారెడ్డి : శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా తాగునీరు, షామియానాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. కాగా జిల్లాలో జరగనున్న ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్ ఉన్నట్టు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో నియోజకవర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించూకో నున్నారని కలెక్టర్ తెలిపారు. శాసన మండలి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది ఒ.పి.ఒ. లను నియమించడం జరిగిందని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు

- జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్

కామారెడ్డి : ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయనున్నట్టు జిల్లా ఎస్పీ సింధుశర్మ తెలిపారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 54 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్నాయన్నారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించినట్టు తెలిపారు. 8 రూట్స్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని 08 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి డిఎస్పిలు 04 , సిఐలు 8, ఎస్ఐలు 33, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 58, కానిస్టేబుళ్లు 174, హోమ్ గార్డ్స్ 35 మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 312 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, సిఐలు సర్కిల్ పరిధిలో, డిఎస్పిలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని ఎస్పి తెలిపారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

బీజేపీ అభ్యర్థులను ఓడిద్దాం

- పట్టభద్రుల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌కు, టీచర్ ఎమ్మెల్సీలో టీపీటీఎఫ్ అభ్యరి అశోక్‌కు సీపీఐ(ఎం) మద్దతు
- ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ నెల 27న జరిగే శాసనమండలి ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించటానికి కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఈ రాష్ట్ర ప్రజలను విస్మరించి బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు చూపెట్టకపోవడంతో పాటు నిజామాబాద్ జిల్లాకు కేటాయించిన పసుపు బోర్డు ఏర్పాటు కొరకు నిధులను కేటాయించకపోవడం బోధన్ టు బీదర్ రైల్వే లైన్ మార్గాన్ని ఏర్పాటు చేయటానికి ఈ బడ్జెట్లో ప్రతిపాదనలు లేకపోవడం అదేవిధంగా ఆర్మూర్ నుండి ఏర్పాటుకు అనేక సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తున్నప్పటికీ ఈ బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు జరపకపోవడం మూలంగా ఈ జిల్లా ప్రజల పట్ల బిజెపి కు ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం కూడా బిజెపి పట్టించుకోకపోవడం మూలంగా ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించాలని అందుకొరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) నిర్ణయించినట్టు తెలిపారు.

అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ ప్రాంత ఉపాధ్యాయులు బిజెపి అభ్యర్థిని ఓడించటానికి టి పి టి ఎఫ్ అభ్యర్థి అశోక్ కు ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భావోద్వేగాలతో ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నించే బిజెపి గెలిచిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కేంద్రం నుంచి ఎటువంటి నిధులను తీసుకురాకుండా ఉన్నప్పటికీ ప్రజలు తమనే ఆదరిస్తారని భ్రమలు పెరుగుతున్నాయని వాటిని ప్రజలు అర్థం చేసుకొని బిజెపికి ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

100 శాతం టాక్స్ వసూలు చేయాలి : డీఆర్‌డీవో పీడీ

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని డిఆర్‌డిఓ పిడి మండల ప్రత్యేక అధికారి సురేందర్ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ఉపాధి సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పన్నులు వసూలు చేస్తే గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. వేసవికాలం ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నరేష్, ఎం పి ఓ మలహరి, కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు

అంగన్‌వాడీల జోలికొస్తే ఊరుకోం

- జుక్కల్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వినోదను సస్పెండ్ చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ డిమాండ్.. ఐసీడీఎస్ పీడికి ఫిర్యాదు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

జుక్కల్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వినోదను సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ పీడీ ప్రమీలకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. జుక్కల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న వినోదను అక్కడి టీచర్లు, ఆయలు భరించే లేని స్థితిలో లేరనీ, ఆమె వేధింపులు ఆ స్థాయిలో ఉన్నాయని అన్నారు. ఆమెను భరించలేక ఆమె మీద అనేక ఫిర్యాదులు వస్తే గతంలో మద్నూర్ సెక్టరు, డోంగ్లి సెక్టర్‌లో ఈమె వేధింపులు భరించలేక పనిష్మెంట్ గా అక్కడి నుండి ట్రాన్సర్ చేశారన్నారు. ప్రస్తుతం జుక్కల్‌లో సైతం ఆమె వేధింపులు కొనసాగుతున్నాయన్నారు. ఏకంగా 32 మంది టీచర్ల ఒక్క రోజు వేతనాలు తప్పుడు పద్ధతిలో కట్ చేయించినట్టు తెలిపారు. దీనిపైన మద్నూర్ సిడిపిఓ ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదనీ తెలిపారు. తప్పుడు పద్ధతులకు పాల్పడుతు, అనేక విధాలుగా అంగన్‌వాడీలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్న జుక్కల్ ఏ డబ్ల్యు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ను సస్పెండ్ చేయాలని, అంగన్‌వాడీలకు ఒక్కరోజు వేతనం ఇప్పించాలని కోరారు. చర్యలు తీసుకోకుంటే జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని, పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కే. రాజనర్సు, సిఐటియూ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని గెలిపించండి

- బార్‌కౌన్సిల్ సభ్యులతో షబ్బీర్‌అలీ



మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం కామారెడ్డి పట్టణంలోని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి పుట్యారి నరేందర్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ న్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నం చేస్తాం, న్యాయవాదుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా మీ గళం వినిపించడానికి శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులైన న్యాయ వాదులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తే, మీ తరపున ప్రభుత్వంతో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తాడని హామీ ఇస్తున్నట్టు తెలిపారు.

పండుగలొస్తే పిరం

- ప్రజల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- అమాంతంగా ధరలు పెంచి విక్రయం



పండ్లు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

నవతెలంగాణ-కామారెడ్డి

పండగ వస్తే పాపంగా మారిందని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. పండగ సమయంలో ప్రతి వ్యాపారులు ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకుంటున్నారని ఇలాంటి దానిపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరుకుంటున్నారు. ఇటు పండ్ల ధరలు కానీ అటు నూనె వస్తువుల ధరలు గాని పెరగడం పై ప్రభుత్వం దృష్టి పెట్టకపోతోందనీ దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతూ అమ్ముతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

శివరాత్రి పురస్కరించుకొని వినియోగదారులతో మార్కెట్ కళకళలాడుతోంది. మామూలు రోజుల్లో అరటి పనులు డజన్ 50 రూపాయలు ఉండగా అవి మహాశివరాత్రి సందర్భంగా 80 నుండి 100 రూపాయలు పలుకుతున్నాయి. కిలో సపోటా 60 నుండి 70 రూపాయల వరకు ఉండగా దానిని 100 నుండి 120 వరకు విక్రయిస్తున్నారు. అంగూర్ వంద రూపాయలకు కిలో ఉండగా నేడు 140 కిలో అమ్ముతున్నారు. రత్నపురి గడ్డ కిలో నిన్నటి వరకు 40 రూపాయలకు అమ్మగా నేడు 60 రూపాయల కిలో విక్రయిస్తున్నారు. విధి లేని పరిస్థితుల్లో వినియోగదారుల సైతం అధిక ధరలు పెట్టి పనులను కొనుగోలు చేస్తున్నారు. అవి ముందుగానే తీసుకువచ్చి నిలువ తీసుకునేందుకు వీలు లేకపోవడంతో దీనిని ఆసరాగా చేసుకున్న వ్యాపారలు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు.

మహాశివరాత్రి రోజు ఎక్కువ మంది ఉపవాసం ఉంటారు. పండ్లనే ఆహారంగా తీసుకుంటారు. దీంతో వ్యాపారులపై నియంత్రణ లేకపోవడంతో వారు ఇష్టారీతిగా విక్రయిస్తున్నారు. ఇక ముందైనా ప్రభుత్వ స్పందించి ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

నిరాడంబరంగా ప్రారంభమైన సైన్స్ సంబరాలు





రిబ్బన్‌కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు.. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల నృత్యప్రదర్శన

నవతెలంగాణ-కంఠేశ్వర్

జనవిజ్ఞాన వేదిక, మల్లు స్వరాజ్యం ట్రస్ట్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్సు పోటీలు మంగళవారం నిరాడంబరంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వివిధ స్కూళ్లకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో మంగళవారం నిర్మల్ హృదయ స్కూల్ లో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోస్టర్ మేకింగ్, సైన్స్ ఎగ్జిబిషన్ సంబంధించిన హాల్స్ రిబ్బన్ కట్ చేసి నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు మాట్లాడుతూ సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ సందర్భంగా జాతీయ స్థాయిలో 28 ఫిబ్రవరి సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని, విద్యార్థుల్లో సైన్స్ తృష్ణను శాస్త్రీ ఆలోచనను, ప్రశ్నించే తత్వాన్ని పెంచటానికి ప్రతి సంవత్సరము సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వ్యాసరచన ఉపన్యాస పోటీ పోస్టర్ మేకింగ్ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా సైన్సు గొప్పదాన్ని శాస్త్ర, సాంకేతిక అంశాల పట్ల ఆలోచింపజేసే విధంగా దీని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

జన విజ్ఞాన వేదిక,మల్లీ స్వరాజ్యం ట్రస్ట్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కోయేడి నర్సింలు గౌడ్ రామ్మోహన్‌రావు, గంగా కిషన్ మాట్లాడుతూ భావితరాలకు మెరుగైన సమాజాన్ని అందించాలంటే విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని శాస్త్రీయ ఆలోచన ప్రశ్నించే తత్వం పెరిగినప్పుడే సమాజ మార్పు వస్తుందన్నారు. ఈ సందర్భంగా సహకరించిన నిర్మల హృదయ స్కూల్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. పోటీల అనంతరం పోటీ జ్యూరీ మెంబెర్స్ వేల్యూషన్ చేసి విజేతల నిర్ణయిస్తారు. గెలుపొందిన విజేతలకు మూడు గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా ప్రైజ్ మనీ బహుమతి ప్రధాన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు ప్రసాద్ రావు, శ్రీనివాస్ మదన్మోహన్, భోజయ్య పి రామ్మోహన్రావు, వెంకటమల్లయ్య వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, గగన్కుమార్, విజయఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు ముస్తాబు

- నేడు మహాశివరాత్రి



రెంజల్‌లో ముస్తాబైన ఆలయం

నవతెలంగాణ-విలేకరులబృందం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలు ముస్తాబు అయ్యాయి. ఆలయాలకు రంగు లు వేసి విద్యుత్‌దీపాలు అమర్చ డంతో కళకళలాడు తున్నాయి. నేడు సందర్శకుల తాకిడి ఎక్కు వగా ఉండే అవకాశం ఉండటం తో ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎండలు ముదర డంతో సందర్శకుల సౌకర్యార్థం ఆయాప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

మద్దికుంట లో ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

రామారెడ్డి : మండలంలోని మద్దికుంట లో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, అఖండ దీపారాధన తో ప్రారంభమై సాయంత్రం స్వామివారి ప్రతిమను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఆలయ ప్రధాన పూజారి ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : లింగంపేట మండలంలోని పోల్కంపేట్ హరిహర గోపాలకృష్ణ ఆలయం శెట్టిపల్లి మల్లికార్జున ఆలయం బానాపూర్ రామాలయం భవానిపేట మేంగార, శివాలయం రామాలయం కొర్పల్ రాజరాజేశ్వరాలయం లింగంపేట మండల కేంద్రంలోని నగరేశ్వర ఆలయం రామాలయం తో పాటు తదితరాలయాలను ముస్తాబు చేశారు.

మూడు లింగాల ముచ్చటైన మందిరం..త్రి లింగ రామేశ్వర దేవాలయం



త్రిలింగరామేశ్వర దేవాలయం

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో వెలసిన త్రి లింగ రామేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. రామేశ్వర, సోమేశ్వర, భీమేశ్వర అనే ముచ్చటైన మూడు లింగాల పేరున ఆలయం వెలిసింది. ఈ దేవాలయాన్ని ఎటువైపు నుండి చూసిన లింగాకృతిలో కనిపించడం ఈ ఆలయం ప్రత్యేకత. ఈ ఆలయంలో ప్రతిష్ఠించిన నంది విగ్రహం లేపాక్షి లో గల నంది విగ్రహం కన్నా మిన్నగా ఉంటుంది. నంది విగ్రహంపై చెక్కిన పద్య కృతిలో ఉన్నాయి. ఈ ఆలయానికి ఎంతో విశిష్టమైన చరిత్ర ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ ఆలయానికి నాలుగు ముఖద్వారాలు ఉన్నాయి. ప్రతి గుమ్మానికి రాతి స్తంభాలకు నాగదేవతల విగ్రహాల బొమ్మలను చెక్కబడి ఉన్నాయి. కాకతీయుల కాలంలో ఈ ఆలయం నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

మద్యం దుకాణాలకు సీల్

నవతెలంగాణ-బాల్కొండ

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఈ నెల 27 సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ ఉంచాలని అధికారుల ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో మంగళవారం బాల్కొండ మండల పరిధిలోని వైన్స్, మద్యం దుకాణాలకు ఎక్సైజ్ సిబ్బంది సీల్ వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం 27న సాయంత్రం నాలుగు గంటలకు మద్యం దుకాణాలు తెరుచుకోనున్నాయి.


మద్యం దుకాణాలకు సీల్ వేస్తున్న అధికారులు

చర్చి టవర్ నిర్మాణ పనులు చేయెుద్దు

- కోర్టు తీర్పు వచ్చే వరకూ టవర్ పనులను ఆపాలి

నవతెలంగాణ-వర్ని

మండలంలోని కోటయ్య క్యాంప్‌నకు వెళ్లేదారిలో సిఎస్ఐ చర్చి ముందర గల ఎత్తైనా సిలువ టవర్ నిర్మాణం పనులను కొనసాగించవద్దని ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ సాయిలు చర్చి యాజమాన్యానికి సూచించారు. కేసు కోర్టులో ఉన్నందున టవర్ పనులు తప్ప మిగతా పనులు చేసుకోవచ్చని వివరించారు. గతంలో ఈ టవర్‌పై కేసు నమోదు అయినందున తీర్పు రాలేదని, అనుమతులు లేవని సూచనలు చేశారు.


యాజమాన్యానికి సూచనలు చేస్తున్న అధికారులు

28న జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించాలి

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాలను ప్రతి ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీ, మోడల్‌స్కూల్, ప్రయివేటు పాఠశాలలో తప్పకుండా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, బయోలజీ సైన్స్ ప్రాక్టికల్ టెస్టులు నిర్వహించాలని సూచించారు.

ఆర్టీసీ సొంత ఆస్తిగా భావించి విధులు నిర్వహించాలి


మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ జోత్స్న

నవతెలంగాణ-బోధన్

ఆర్టీసీ సంస్థను డ్రైవర్లు, కండక్టర్స్ తమ సొంత ఆస్తిగా భావించి విధులు నిర్వహించాలని రీజనల్ మేనేజర్ జోత్స్న అన్నారు. మంగళవారం బోధన్ డిపోలో ఆర్టీసీ సిబ్బందికి ఏర్పాటు చేసిన 'పవర్' శిక్షణ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు పవర్ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు బాధ్యత తీసుకుని, సంస్థ నాది అనుకుని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. డిపో అభివృద్ధికి తద్వారా సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, శ్రీనివాస్, ఏఈ శ్రావణ్, ఎస్టీఐ లక్ష్మణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ఇక్రాన్‌పల్లి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని తొర్లికొండ, బ్రాహ్మణపల్లిలో ఎన్నికల ప్రచారంలో టీచర్స్, గ్రాడ్యుయేట్స్‌ను కలుసుకుని బీజేపీకి ఓటు వేయాలని బీజేపీ నాయకులు కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రూరల్ ఇంచార్జ్ దినేష్ కులచారి, మండలాధ్యక్షులు ప్రసాద్ కన్నెపల్లి, వంశీగౌడ్, వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పు రాజేందర్, ఈర్ల భూమేశ్వర్, మహేందర్, ప్రసాద్ కొప్పు, సంజీవ్, విక్రంపటేల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు 'సై టీబీ'


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

క్షయ వ్యాధి నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సై-టీబీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా మంగళవారం చేపట్టాయి. గురువారం నిజామాబాద్‌తో పాటు జిల్లాలోని వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగుల కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా టీబీ అధికారిని డాక్టర్ దేవి నాగేశ్వరి మాట్లాడుతూ.. సై టీబీ పరీక్ష అనేది మానవ శరీరంలో టిబి ఇన్ఫెక్షన్ ఉందో లేదో తెలుసుకోవడానికి ఉపయోగపడే ముందస్తు పరీక్ష అని తెలిపారు. కొన్ని సందర్భాల్లో టిబి లక్షణాలు కనపడవని.. కానీ టిబి ఇన్ఫెక్షన్ ఉండొచ్చునని వివరించారు. అలాంటి వాటిని కూడా కనిపెట్టడంలో సై టిబి పరీక్ష ఉపయోగపడుతుందని చెప్పారు. డయాబెటిక్, టీబీ కాంటాక్ట్స్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రమేష్, డాక్టర్ వీణ, డాక్టర్ శరత్ చంద్ర, జిల్లా టీబీ కోఆర్డినేటర్ రవిగౌడ్, సిహెచ్ఓ నారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్‌లోని ఉన్నత పాఠశాలలో ఈ నెల 27న జరగబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎ మ్మార్వో సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు బయటపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయటపెట్టారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం నిజామాబాద్‌కు వచ్చి పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి బిఆర్ఎస్ బిజెపి కలిసి చేస్తున్న కుట్రలను వివరించడంతో అబద్ధపు ప్రచారాలు చేస్తూ తామే గెలుస్తామని భ్రమలో ఉన్న బిజెపి నాయకులు ఒక్కసారిగా కంగుతిన్నారని తెలిపారు. పట్టభద్రులు ప్రభుత్వానికి పట్టభద్రులకు అనుసంధానంగా పనిచేసే విధంగా నరేందర్‌రెడ్డికి బ్యాలెట్ పేపర్లో రెండో నెంబర్‌లో మొదటి ప్రాధాన్యత ఓటువేసి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబుద్ బిన్ హందాన్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, బింగి మధుసూదన్, సాయికిరణ్, శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికే ఓటు వేయాలి

- పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-నిజామాబాద్/ఏర్గట్ల

ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్నూరి నరేందర్‌రెడ్డికే మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని మంగళ్‌పహాడ్, ఎడపల్లి, జానకంపేట్, కుర్నాపల్లి తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి, వారి భవిష్యత్తు ఉద్యోగాల నియమానికి ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్నూరి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి బొబ్బిలి శ్రీనివాస్, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ, ఎడపల్లి మాజీ సర్పంచులు శంకర్ నాయుడు, ఎల్లయ్య యాదవ్, నాయకులు చేపూర్ శ్రీనివాస్‌గౌడ్, పురం శేఖర్, తాటి సంతోష్‌గౌడ్, కుంట శ్రీనివాస్, సాయిచరణ్ గౌడ్, శివరాం ప్రసాద్, ఇరెండ్ల నవీన్, గోపాల్, మాచుకూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మద్దతిచ్చి గెలిపించాలని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల వద్దకు వెళ్ళి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్ మాట్లాడుతూ.. నిరుద్యోగుల బాధలు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని, మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్‌రెడ్డికి వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరుతున్నానన్నారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, నాయకులు తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, మునిరోద్దీన్, రొక్కెడ సంజీవ్, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.


ఏర్గట్ల: ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఓటు కొనుగోలుకు వెనుకాడటం లేదు

- తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఈ నెల 27న జరుగుతున్న ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్స్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పలుకుబడి గల ఇండిపెండెంట్ అభ్యర్థుల సైతం ఓటును కొనుగోలు చేయడానికి వెనుకాడడం లేదని, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటుకు రూ.5వేలు, టీచర్ ఎమ్మెల్సీ ఓటుకు ఐదు నుంచి పదివేలు ఇవ్వడానికి ఒప్పందాలు చేసుకుంటున్నారని, ఇప్పటికే కొన్ని చోట్ల నాయకుల వద్దకు, మధ్యవర్తుల చేతికి డబ్బుల సంచులు చేరుకున్నాయని తెల ంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు తెలంగాణ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు మంగళవారం తెలియజేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న ఎన్నికల తీరు దారుణంగా ఉందని, ఎవరు గెలుస్తున్నారనే చర్చ కంటే ఎవరు ఎక్కువ డబ్బులు పంచుతున్నారనే దానిపైననే చర్చ జరుగుతుందని, ఎలాగైనా గెలిచి తీరాలని ఇది తమకు జీవన్మరణ సమస్యగా అభ్యర్థులు భావించడంతో డబ్బుల పంపిణీ వ్యవహారం పరాకాష్టకు చేరుకుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న వాళ్లకు భారీ ఎత్తున ముడుపులు చెల్లించడానికి ముఖ్యమైన పార్టీల అభ్యర్థులందరూ సిద్ధపడ్డారని, ధన బలం, ఖండ బలం ఉన్న సంపన్న వర్గాలకే టికెట్ కేటాయించడం మూలంగానే భారీ ఎత్తున ఓట్ల కొనుగోలు జరుగుతుందని, ఒక్కొక్క అభ్యర్థి మొత్తం ఖర్చు రూ.50కోట్లు ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడటం లేదని డాక్టర్ కేశవులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రజాస్వామ్య విధానంలో ఓట్ల కొనుగోలు తంతు విషయాన్ని ఎన్నికల సంఘం చూసీ చూడనట్లు నడుచుకోవడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదని, ఈ విషయంలో ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు తీసుకొని ఎన్నికలను సజావుగా జరిపించాలని డాక్టర్ కేశవులు ఎన్నికల సంఘాన్ని కోరారు.

ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- పీడీఎస్‌యూ డిమాండ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్‌లు చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామబాద్ నగరంలోని గూపన్‌పల్లి శ్రీ చైతన్య పాఠశాల ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భ:గా అడ్మిషన్ కరపత్రాలను దహనం చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమైందని తెలిపారు. గల్లీగల్లీకి మోడల్ స్కూల్స్, ఈ టెక్నో, ఫౌండేషన్, ఈ-టెక్నో డిజీ, మెడిసిన్, ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకుని యథేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్‌లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారన్నారు. ఉపాధ్యాయ అర్హతలు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారని తెలిపారు. రేకుల షెడ్ల నుంచి మొదలుకుని, అప్ స్టేర్ బిల్డింగ్‌లలో తరగతి గదులను నిర్వహించడం విద్యార్థులకు ప్రమాదకరమైనవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.అనిల్‌కుమార్, జిల్లా కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు వినోద్, నాగేష్, నసీర్, సంతోష్, సునీల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



వినతి అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

సిర్పూర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని సిర్పూర్ పాఠశాల విద్యార్థులను మంగళవారం క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల వయసులో అందుకునే విజ్ఞానం ఎంతో విలువైనదని, పాఠాలు చదువుకోవడంతో పాటుగా క్షేత్ర పర్యటనలు చేయడం ద్వారా అనేకమైన విషయ పరిజ్ఞానాన్ని, విజ్ఞానాన్ని, వినోదాత్మకంగా అందుకోగలుగుతారని సిర్పూర్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేష్ రావు అన్నారు. మంగళవారం సిర్పూర్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థులకు క్షేత్ర పర్యటన కింద డిచ్‌పల్లి ఖిల్లా రామాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ.. ఏడవ తరగతి తెలుగు పాఠ్యభాగంలో శిల్పి అనే పాఠం ఉందని, గుర్రం జాషువా రాసిన ఈ పాఠం చాలా అద్భుతమైన వర్ణనలతో శిల్పి గొప్పతనాన్ని తెలియజేసిందని, అట్లాగే భారతీయ శిల్ప సంపద ఔన్నత్యాన్ని తెలిపిందని వివరించారు. దానిని పిల్లలకు అనుభవంలోకి తీసుకురావడానికి, పాఠం బోధించిన తర్వాత పద్యాలను విద్యార్థులకు కంఠతా నేర్పించిన తర్వాత, ఆ విద్యార్థుల్ని డిచ్‌పల్లి ఖిల్లా రామాలయానికి తీసుకొచ్చి వారికి శిల్ప సౌందర్యంపై, శిల్పి గొప్పతనంపై, శిల్పాల ఔన్నత్యంపై శిల్ప నిర్మాణ పద్ధతులను అనుభవంలోకి విద్యార్థులకు వచ్చేలా తెలియజేశారు.

ఈ క్షేత్ర పర్యటనలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్యామల, ఏడవ తరగతి విద్యార్థులు ఆనంద్, సాయిచరణ్, సుశాంత్, మధుచరణ్, శ్రీశాంత్, సింధూజ, ప్రణూష, శ్రీ వర్షిణి, కృతిక, ప్రీతి, నీహారిక, లతిక, మధుశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ క్షేత్ర పర్యటన తమకు గొప్ప స్ఫూర్తిని పంచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్


బ్యాలెట్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్‌లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలన జరిపారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 255 మంది దరఖాస్తు చేసుకోగా, ఉదయం 11 గంటల సమయానికి ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.

కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు భరోసా లేదు


మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కంఠేశ్వర్‌లోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలనలో కూడా తెలంగాణ ప్రజలకు అదే అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు వారి సమస్యలకు భరోసా లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగులను నిండా ముంచిన కేసీఆర్‌కు ఏ గతి పట్టిందో రేవంత్‌కు అదే గతి పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగులకు ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 4వేలు, విద్య భరోసా గ్యారంటీ, ఆడబిడ్డలకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీలు, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ 6వేల కోట్లకుపైగా ఉన్న బకాయిలు విడుదల చేసేవరకు బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచిపెట్టదని హెచ్చరించారు. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు ఆలోచించి ఓటేయ్యాలన్నారు. మళ్ళీ కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయి గోస పడొద్దని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మెడలు వంచి అమలు చేయించాలంటే మండలిలో ప్రశ్నించే గొంతుకలైన బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్యకు, అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ఆనంద్‌రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి మహోత్సవ వేడుకలకు సన్నద్ధం


మాట్లాడుతున్న ఎస్సై జి. మహేష్ కుమార్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన జరగబోయే మహాశివరాత్రి మహోత్సవ వేడుకలకు స్థానిక అగ్గిగుండాల స్థలాన్ని సర్వ సమాజ్ కమిటీ సభ్యులు, అధ్యక్షులు నీలం రవి, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, ఎస్సై జి.మహేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. గుడిలో ఎలాంటి రద్దీ లేకుండా చూసేందుకు, రోడ్ల పైన మహాశివరాత్రి వేడుకల ఉత్సవాల్లో ఎలాంటి ట్రాఫిక్ జామ్ ఉండకుండా క్షుణ్ణంగా పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలను మార్గమల్లింపు చేసే విధంగా ప్రయత్నిస్తామని ఎస్సై జి.మహేష్ తెలియజేశారు. అలాగే నంది గుడి ఆలయ అర్చకులు మహాశివరాత్రి రోజు అభిషేకం, కళ్యాణ మహోత్సవం ఏ విధంగా ఉండాలని, తగిన సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ సర్వ సమాజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు వీడ్కోలు పార్టీ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో మంగళవారం 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థుల కు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో నాగిరెడ్డిపేట్ ఆదర్శ పాఠశాల పేరును మొదటి స్థానంలో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

నవతెలంగాణ-నిజాంసాగర్



రానున్న వేసవికాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 కేటగిరి వారిగా జాబితాలను సిద్ధం చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ గ్రామాలలో నిర్వహించాలని నిర్దేశించిన కొలతల ప్రకారం పనులను చేయించాలని ఆయన కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిత పంచాయతీ కార్యదర్శులు సంతోష్, భారతి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి

- పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి
- ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలి
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని చెప్పారు.



నసురుల్లాబాద్‌లో పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

మంగళవారం పలు చోట్ల పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. ఏర్పాట్లపై పలు సూచనలు ఇచ్చారు.

నసురుల్లాబాద్ : బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి నసురుల్లాబాద్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి, ఇతర సదుపాయాలను పరిశీలించారు. ఓటర్లకు కనీస సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు వీరి వెంట తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఆర్ ఐ సాయిలు తదితరులు ఉన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఎంపీడీవో

జుక్కల్ : జుక్కల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఎంపీడీవో, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ సందర్శించారు. ఈనెల 27వ తారీఖున జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో అర్హులైన వారు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేసే ముందు ఓటు హక్కు కార్డు లేదా ఆధార్ కార్డు ఏదైనా గుర్తింపు కార్డును కచ్చితంగా వెంట తీసుకురావాలని, అధికారులు అడిగినప్పుడు వాటిని ఎన్నికల హాలులో చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు జుక్కల్ జడ్పీ హెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంలో ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను మంగళవారం గాంధారి తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు, ఆర్ ఐ ప్రదీప్ తదితరులు పరిశీలించారు.

శ్రామికవర్గ దృక్పథం కలిగిన అశోక్ కుమార్‌ను గెలిపించండి

నవతెలంగాణ-కామారెడ్డి

విధాన పరిషత్ ఎన్నికల రంగం లో ముఖ్యంగా ఉపాధ్యాయ ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఒకవైపు ఉపాధ్యాయ ఉద్యమాల్లో పనిజేసిన వారు మరొకవైపు విద్యావ్యాపారులు పోటీలో ఉన్నారన్నారనీ శ్రామికవర్గ దృక్పథం కలిగిన విద్యార్థుల, ఉపాధ్యాయుల ప్రతినిధిగా కరీంనగర్ ఎమ్మెల్సీ నుండి అశోక్ కుమార్‌ని గెలిపించాలని టీచర్లకు టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చాకినాల అనిల్ కుమార్ మంగళవారం పిలుపునిచ్చారు. శ్రామిక వర్గాలకు చెందిన వారు ఒకవైపు, శ్రమను దోచుకొని సంపన్నులైన వారు ఒకవైపు ఉన్నారని ఇద్దరి మధ్యన పోటీ జరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ ద్వారానే విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందాలనే డిమాండ్ వైపు ఎవరు నిలబడుతారో, అన్ని స్థాయిల్లో ప్రస్తుతం పనిజేస్తున్న అర్హులైన ఉపాధ్యాయులను ప్రభుత్వ రంగంలో విలీనం జేసీ, మొత్తంగా విద్యారంగంలో పనిజెస్తున్న అధ్యాపకుల అందరికీ మెరుగైన జీవన ప్రమాణాల కోసం పనిజేసే అశోక్ కుమార్‌కు ఉపాధ్యాయులు, అధ్యాపకులు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి కరీంనగర్ ఎమ్మెల్సీ గా ఎన్నుకోవాలని కోరుతున్నాము అన్నారు.

మూగబోయిన నిఘానేత్రాల పునరుద్ధరణ

నవతెలంగాణ-పిట్లం



మండల కేంద్రంలో మూగబోయిన నిఘా నేత్రాలను పోలీసులు ఎట్టకేలకు పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో 4 , శివాజీ చౌరస్తాలో 4 సీసీ కెమెరాలను ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల నిఘా నేత్రాలు పనిచేయలేకపోవడంతో దొంగతనాలను , అసాంఘిక చర్యలను సకాలంలో గుర్తించలేకపోయామని తెలిపారు. ఇటీవల బిచ్కుంద వెళ్లే రోడ్డు మార్గంలో గల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదురుగా గల ఎస్బిఐ ఏటీఎంలో ముసుగు దొంగలు హల్ చల్ చేసి గ్యాస్ కట్టర్ సహాయంతో ఏటీఎంలో ధ్వంసం చేసి , బ్యాంకు లోని సీసీ కెమెరాలపై స్ప్రే చేసి ఆనవాళ్లు గుర్తు తెలియకుండా జాగ్రత్త పడి సుమారుగా 17 లక్షల పైచిలుకుల రూపాయలను దొంగిలించారని వారిని పట్టుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో మండలంలో గల నిఘా నేత్రాలు పని చేసినట్లయితే ఇట్టి కేసును సకాలంలో చేదించేవారిమని అన్నారు. దొంగతనాలను, అసాంఘిక చర్యల కట్టడికి గాను మండల కేంద్రంలోని సుమారుగా 40 నిఘా నేత్రాలను పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బుచ్చయ్య , సాయిబాబా , వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న హరికృష్ణను గెలిపించాలి

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రసన్న హరికృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కామారెడ్డి విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. విద్యావేత్త, మేధావి, సమాజం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. కార్పొరేట్, కామన్ మ్యాన్ కి జరుగుతున్న పోరాటంలో పట్టభద్రులు అందరు ఏకమై గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సతీష్, వంశీ, రాజు, రాహుల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

- ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ

నవతెలంగాణ-తాడ్వాయి



మాట్లాడుతున్న సాజిద్‌అలీ

గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ అన్నారు. మంగళవారం మండల పరిష్కారంలో పంచాయతీ కార్యదర్శులకు క్షేత్ర సహాయకులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో కనీసం 50 మంది పనులు చేసే విధంగా ప్రోత్సహించాలని 20 మంది కంటే తక్కువ హాజరైన గ్రామాల్లో క్షేత్ర సహాయకులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షేత్ర సహాయకులు లేని గ్రామాల్లో కూలీల ను ప్రోత్సహించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నీ సవిత రెడ్డి టిఏ స్వామి, మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులున్నారు.

పంటలు పరిశీలన

నవతెలంగాణ-మద్నూర్



పంటలు పరిశీలిస్తున్న అధికారులు

మద్నూర్ మండలంలోని సుల్తాంపేట్ గ్రామంలో యాసంగిలో సాగు చేస్తున్న వరి పంటను మండల వ్యవసాయ అధికారి రాజు పరిశీలించారు. సాగైన ప్రతి పంట ఏ ఈ ఓ ల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉష్ణోగ్రత పెరిగిపోవడం వలన భూగర్భ జలాలు పడిపోతున్నాయని, కావున ముఖ్యంగా బోరు వద్ద వరి వేసుకున్న రైతులు నీటిని జాగ్రత్తగా పంటలకు వాడుకోవాలని సూచించారు. బోరు నుండి నీరు రావడం తక్కువ అయినా దగ్గర తడుల పద్ధతిలో నీటిని పొలాలకు వేసుకోవాలని వ్యవసాయదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శిల్పింగ్, ,మరియు రైతులు రాజేశ్వర్, బస్వంత్ రావు, ధనరాజ్, సంతోష్ సిందే, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మేషన్ రోడ్డు పనులు పరిశీలన

నవతెలంగాణ-కామారెడ్డి(బిబిపేట్)

బిబిపేట మండలంలో పలు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనుల్లో భాగంగా ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజులకు దగ్గరగా ఉన్న కూలీలకు పని కల్పిస్తున్నామని, 50 మంది కూలీలకు తగ్గకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం భీబిపేట మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలో అంగన్వాడి సెంటర్ వద్ద నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మించడం వల్ల నీటి నిలువలు పెరుగుతాయి అన్నారు. ఆయనతోపాటు బీబీపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్,, టెక్నికల్ అసిస్టెంట్ వినయ్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌పోజర్ విజిటకు గాంధారి ఉన్నత పాఠశాల విద్యార్థులు



స్వర్ణగిరి దేవస్థానం వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-గాంధారి

పిఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి 8వ 9వ తరగతి విద్యార్థులు ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా యాదాద్రి, స్వర్ణగిరి, సిద్ధిపేట్ కోమటి చెరువులను సందర్శించినట్టు ప్రధానోపాధ్యాయులు శ్రీరంగ వెంకటేశ్వర్‌గౌడ్ మంగళవారం తెలిపారు. చారిత్రక కట్టడాలు , పురాతన ఆలయాలు సందర్శించడం వల్ల నిర్మాణ శైలి, శిల్పుల నైపుణ్యత ఆనాటి చారిత్రక విషయాలు శిలాశాసనాల ద్వారా తెలుసు కోవచ్చని తెలిపారు. విజ్ఞానాన్ని పెంపొందించే ఈ సందర్శనలోఉపాధ్యాయ బృందం రాజా పండిత్, మల్లేష్ ,శ్రీదేవి ,వనజ ,రాధాదేవి, చక్రధర్ ,శరణ్య ,సంగీత, జ్ఞానేశ్వర్, బాల్ రెడ్డి, నాగలక్ష్మి ,సాయిలు విద్యార్థులు పాల్గొన్నారు

ఆస్పత్రిలో పత్తాలేని వైద్యుడు

- ఎంపీడీవో పర్యటనలో వెలుగులోకి
- ఫోన్ చేయగా వస్తున్నా.. అంటూ దాటివేత వైఖరి

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిలో జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలనకు వెళ్లిన ఎంపీడీవోకు అక్కడ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ వైద్యుడు లేకపోవడంతో తనను ఫోన్ ద్వారా సంప్ర దించారు. ఇదిగో వస్తున్నానని అదిగో వస్తున్నానని సమాధానం చెప్పి.. ఎంపీడీవో ఉన్నత సేపు రాకపోవడం గమనార్హం. ఆకస్మికంగా తనిఖీ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని, వైద్యులు సరిగ్గా విధులు నిర్వర్తించడం లేదని ఆరోపణలు వ్యక్తమైయ్యాయి.

ఆదేవిధంగా మెడికల్ స్టోర్ స్టోర్ లో ఉన్న మందులను వాటి వివరాలను రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న మందుల స్టాకు



ఆస్పత్రిలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

వివరాలను పరిశీలించారు. కాలం చెల్లిన మందులు స్టోర్‌లో ఉంచకుండా వాటిని గుంత తీసి పూడ్చివేయాలని, ఎక్కడపడితే అక్కడ బయట పడేవేయాదని సూచించారు. ప్రస్తుతం ఉన్న స్టాఫ్‌ను అందర్నీ ఒక్కొక్కరిగా వారు నిర్వహిస్తున్న విధులను గురించి వారు చేస్తున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే రోగులకు మర్యాదగా మాట్లాడి వారి కి చికిత్స చేసి పంపించాలని స్టాఫ్ ను సూచించారు.

నర్సరీల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు

నర్సరీల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని జుక్కల్ ఎంపిడిఓ శ్రీనివాస్ అన్నారు. ఆస్పత్రి వెనుక గల ఖాళీగా ఉన్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీంలో ఏర్పాటు చేసిన నర్సరీలను సంబంధిత గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతగా మెలగాలని, నర్సరీలలో చెట్ల పెంపకంలో నిత్యం వాటి బాగోవులు నీరు పెట్టడం, కొత్త మొక్కల పెంపకం కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో నూ మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించరాదని రాబోయే రోజులలో హరితహారంలో నాటుకోవడానికి మనం పెంచిన మొక్కలే అందు బాటులో ఉంచవలసి వస్తుందని , ఒకవేళ మొక్కలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని , అందుకే ఇచ్చిన టార్గెట్ల మేరకు నర్సరీలలో మొక్కల పెంపకం చేపట్టాలని ఎంపీడీవో అన్నారు.

బాధితపిల్లలకు అండగా బడిపంతులు



విరాళం అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని స్కూల్ తండాకు చెందిన పాఠశాల విద్యార్థులైన అక్క చెల్లెలు కూల్‌డ్రింక్ అనుకొని పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న విషయం విధితమే. వారి కుటుంబ పరిస్థితి ఆర్థికంగా కడు పేదరికం ఎదుర్కొంటున్నారని తెలుసుకొని రెడ్డి పేట జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు రూ పదివేలు, జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ తండా ఉపాధ్యాయులు రూ 6000, స్కూల్ తండా ప్రైమరీ ఉపాధ్యాయులు రూ 6000, బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తీవ్ర పేదరికంలో ఉండి ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. పిల్లలు త్వరగా కోలుకోవాలని కోరారు.

కాగా మాజీ విప్ గంపగోవర్ధన్ రూ.10 వేలు అందజేశారు. మాజీ మంత్రి కేటీఆర్ స్పందించి రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆగయ్యను ఆసుపత్రికి పంపించి, మేనేజ్మెంట్ తో మాట్లాడి ఆస్పత్రి బిల్లును జీరో చేయించడంతో బాధిత కుటుంబం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని గొడుగుమర్రి తాండ కు చేందిన కేలోతు దర్య నివాసపు గుడిసె ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమవడంతో, సర్వాన్ని కోల్పోయి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి స్పందించి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా రూ 2000, 50 కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు రగోతం రెడ్డి, గ్రామ నాయకులు బాపూరావు, గణేష్, రవి, పిర్ సింగ్, దయానంద్, కూడెల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్



ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి ప్రీతమ్‌ను మేడ్చల్ జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు పత్తి కుమార్‌ను సదాశివ నగర్ మండలం మంగళవారం మల్లన్న గుట్ట వద్ద ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను శాలువతో సన్మానించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఓ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా మీదుగా వెళుతున్న సందర్భంగా మార్గమధ్యంలో సదాశివనగర్ మండల స్థానిక నాయకులు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగా గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు కవిన్ తదితరులు స్వాగతం పలికి సన్మానించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

- పలుచోట్ల కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-విలేకరులబృందం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగిన ఆల్‌ఫోర్స్ అధినేత వూట్కూరి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో పట్టభద్రులను కలిసి విన్నవించారు.

మద్నూర్ : మద్నూర్ మండలంలో ఎమ్మెల్సీ పట్టభద్రులు అయినటువంటి ఓటర్లను కలిసి మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేయమని కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల వద్దప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల యువత అధ్యక్షుడు హనుమంత్ యాదవ్ అలాగే తైదల్వార్ రవి కర్మలకర్ అఖిల్ బండివారం హన్మాండ్లు బాలు యాదవ్ పాల్గొనడం జరిగింది.

దోమకొండ : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఈనెల 27న జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ దోమకొండ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రాడ్యుయేట్ ఓటర్ అభ్యర్థుల ఇంటి వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షమ్మీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలి

నిజాంసాగర్ : కాంగ్రెస్ అభ్యర్థి అయిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ అన్నారు. మంగళవారం మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులు అందరు కూడా కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్పోక్ పర్సన్ చలగాని దయాకర్, లక్ష్మయ్య, బంగ్లా ప్రవీణ్, గోపాల్ డాక్టర్ పాల్గొన్నారు.

తాడ్వాయి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం ఎర్రపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు భర్తీ చేసిన ఉద్యోగ వివరాలు, ప్రకటించిన జాబ్ క్యాలెండర్ తదితర విషయాలు పట్టభద్రులైన ఓటర్ల ఇండ్ల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి రెడ్డి జలంధర్ రెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ మద్ది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు అంబీర్ శ్యామ్ రావు, టి మోహన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మల్లేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గైని రాజలింగం, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్పేట గ్రామంలో మంగళవారం రోజు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొరపతి శేఖర్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్ర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ రాగూర్, సుధాకర్, ఫారూఖ్ సాబ్, గులాంశం తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తరపున నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ ఎల్లమయ్య విట్టల్ నగేష్, రాజు , సమన్వయ కమిటీ సభ్యులు అట్టెం శ్రీనివాస్, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి(లింగంపేట) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని మాచపూర్ పెద్దారెడ్డి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్సీ పట్టభద్రుల గడపగడపకు ప్రచారానికి వెళ్లిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.. పలువురు ఓటర్లకు ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడించారు. ఆల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



నాగిరెడ్డిపేట్‌లో..



లింగంపేట్‌లో



దోమకొండలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ డైరెక్టర్‌గా జమీల్ అహ్మద్ నియామకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎమ్‌డీ జమీల్ అహ్మద్‌ను నియమిస్తూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు నియామకపు ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. డాక్టర్ జమీల్ అహ్మద్ దశాబ్దకాలంగా హిందీ డిపార్ట్‌మెంట్‌లో సేవలు అందిస్తున్నారు. డాక్టర్ జమీల్ అహ్మద్ గతంలో హిందీ డిపార్ట్మెంట్ హెడ్‌గా, బిఓఎస్ చైర్మన్‌గా, పి.ఆర్.ఓ. (డైరెక్టర్)గా, చీఫ్ వార్డెన్‌గా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ జమీల్ అహ్మద్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో నియామకపు ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ టీ.యాదగిరిరావుకు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

శివ పార్వతుల కల్యాణోత్సవానికి విరాళం


విరాళం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కళ్యాపూర్ గ్రామంలో శివపార్వతుల కల్యాణోత్సవం, శివరాత్రి పండుగను పురస్కరించుకొని రూ.50వేలు విరాళాన్ని అందజేసినట్లు బీఆర్ఎస్ యువ నాయకుడు పిల్లల ప్రవీణ్ పేర్కొన్నారు. తమ గ్రామంలోని పురాతన శివాలయంలో మరమ్మతుల కోసం గ్రామస్తులు ఆమెను కలిశారు. రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

- భీంగల్ ఎంపిడిఓ సంతోష్‌కుమార్


నర్సరీలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని భీంగల్ ఎంపిడిఓ సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని బడా భీంగల్, చెంగల్ గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను, ఉపాధిహామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి నర్సరీ నిర్వహణ పట్ల పలు సూచనలు జారీ చేశారు. వేసవికాలం మొదలవుతున్న తరుణంలో ఎండల తీవ్రత పెరిగినందున నర్సరీ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించి కాపాడేవిధంగా ప్రతిరోజూ మొక్కకు నీటిని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.నర్సయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు రజిత, ప్రదీప్, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు బోర్గం కే ప్రైమరీ, హైస్కూల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


పాఠశాలను పరిశీలిస్తున్న నాయకులు

బోర్గం కే ప్రైమరీ, హైస్కూల్ శిథిలావస్థకు చేరుకున్నాయని (టీజీవీపీ) తెలంగాణ విద్యార్థి పరిషత్ నగర అధ్యక్షుడు అఖిల్ ఆధ్వర్యంలో బోర్గం కే ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి కనీస సౌకర్యాలు, ప్రాథమిక వస్తువులు లేకుండా పిల్లలకోసం శిక్షణ వాతావరణం లేకుండా కనీస సౌకర్యాలు లేకుండా పాఠశాల నడిపిస్తున్నారని, కానీ నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా దీనిపై డీఈవో, అధికారులు స్పందించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింటూ, శశి, సాయి, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు

- ఎన్నికల జోనల్ అధికారి, ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్

నవతెలంగాణ-నిజామాబాద్



ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటింగ్ కేంద్రాలలో పకడ్బందీగా అన్ని సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల జోనల్ అధికారి, ఎడపల్లి మండల తహసీల్దార్ ధన్వాల్ తెలిపారు. ఆయన మంగళవారం తన చాంబర్‌లో పాత్రికేయులతో మాట్లాడారు. ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ జరుగుతుందని ఆయన వివరించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆంగ్ల తెలుగు మాధ్యమం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ కేంద్రంతో పాటు, పట్టభద్రుల ఓటింగ్ కేంద్రాన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి, ఓటర్లు 51 మంది ఉండగా, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 658 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన వివరించారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిజామాబాద్ నుంచి వేములవాడ, ఆర్మూర్ నుంచి వేములవాడ, కామారెడ్డి నుంచి వేములవాడకు స్పెషల్ బస్సులను నడపనున్నట్టు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ టి.జోస్నా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిజామాబాద్ రీజియన్ నుంచి 136 ప్రత్యేక బస్సులను భక్తులకు కేటాయించినట్టు వివరించారు. నిజామాబాద్ నుంచి వేములవాడకు పెద్దలకు రూ.270, పిల్లలకు రూ.150, ఆర్మూర్ నుండి వేములవాడకు పెద్దలకు రూ.220, పిల్లలకు రూ.120, కామారెడ్డి నుండి వేములవాడకు పెద్దలకు రూ.140, పిల్లలకు రూ.80 బస్సు ధరలు నిర్వహించినట్టు తెలిపారు. అలాగే నిజామాబాద్ నుండి లోంక, కామారెడ్డి నుంచి మద్దికుంట సంతాయిపేట్, కొమరవెల్లి పుణ్య క్షేత్రాలకు స్పెషల్ బస్సులను నడుపనున్నట్టు పేర్కొన్నారు.

శ్రీలక్ష్మీనారాయణ రథానికి మరమ్మతులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గల రథం గల్లి లోని శ్రీ లక్ష్మీనారాయణ రథం తాతల జమానాలో తయారు చేశారు. ఏళ్ల తరబడి ఈ రథం బాగానే ఉంది. కానీ దాని ముందు భాగం వర్షానికి ఎండకు కొద్దిగా తుప్పు పట్టి చీకి పోయింది. ఈ ఏడాది రథోత్సవాల కోసం ఊరేగింపు చేయాలంటే రథాన్ని బాగు చేయించే వరకు ఊరేగింపు జరగలేకుండా ఉన్నందున మరమ్మతులు చేయించేందుకు ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రతాన్ని పరిశీలించారు. వడ్రంగి అలాగే వెల్డింగ్ ఇంజనీర్ వరకు కళాకారులను చూపించారు. మే నెలలో రథోత్సవాలు జరుగుతాయని అప్పటివరకు రిపేర్ పనులు పూర్తి చేయాలని ఆలయ కమిటీ గ్రామ పెద్దలు నిర్ణయించారు.

సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- రంజాన్ మాసం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్‌లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్‌లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్‌కు సూచించారు. ఆయా జలాశయాలు, చెరువులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఎన్ని రోజుల వరకు తాగునీటి సరఫరా కోసం అవి సరిపోతాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలతో పాటు, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ అధికారిణి కృష్ణవేణి, కార్మికశాఖ అధికారి యోహాన్, ఏసీపీలు రాజావెంకటరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం ఖాయం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్


అభివాదం చేస్తున్న నాయకులు

సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో బీసీ ఎమ్మెల్సీల అభ్యర్థుల విజయం ఖాయమైందని నరేందర్‌రెడ్డి ఓటమి అని తెలిసిన ఎమ్మెల్సీ ఎన్నికలలో బరిలో ఎందుకు నిలపారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీ అభ్యర్థులే గెలవబోతున్నారని బీసీ అభ్యర్థుల వంద శాతం ఖాయమైందని తెలిపారు. సోమవారం నిజామాబాద్‌లో జరిగిన పట్టభద్రుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక డిఆర్ఆర్ ఫంక్షన్ హాల్ బీసీ సంక్షేమ సంఘం, బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు ఓటములతో తమకు ఎలాంటి నష్టం లేదని వారి, ఓటమి వల్ల ప్రభుత్వానికి వచ్చే డోకాయే ఏమీ లేదని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓటమిని చెప్పకనే చెప్పారని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో ఓటు మనదే- సీటు మనదే మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తు న్నామని, అందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చినట్టు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, అసోసియేటేడ్ ఎ.మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు యు.విజయ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ కారిడోర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు ముఖ్యమంత్రిని కలిశారు. నిజామాబాద్‌కు విచ్చేసిన మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రావులపల్లి జగదీశ్వర్‌రావు, కార్యదర్శి కమల్ ఇనాని కలిసి పుష్పగుచ్ఛాన్ని సమర్పించి నిజామాబాద్ వ్యాపారుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఇక్కడ ఇండస్ట్రియల్ కారిడర్ ఏర్పాటు చేయాలని, నూతన పరిశ్రమలను స్థాపించాలని, డ్రైపోర్ట్ శాంక్షన్ చేయాలని, వ్యాపారాస్తులను ట్రేడ్ లైసెన్స్ ఫీ పేరున వేధింపులు లేకుండా చూడాలని కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఇష్టంతో చదివితేనే మంచి ఫలితాలు

- పదో తరగతి విడ్కోలు సమావేశంలో ఎంఈఓ

నవతెలంగాణ-రెంజల్

రాబోయే 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఇష్టంతో చదివినప్పుడే మంచి ఫలితాలు సాధించగలుగుతారని మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలంటే పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ హైదర్, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు టి.సోమలింగంగౌడ్, కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు పురుషోత్తం, చింతల గంగాధర్, ప్రవీణ్, శంకర్, సలావుద్దీన్, ప్రతాప్, రాజేందర్, రాధా, స్వప్న, పిడి ప్రవీణ్ కుమార్, సౌమ్య, భానుచందర్, జబేరియా, కల్పనా తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఆలోచన చేసి ఓటు వేయాలి

నవతెలంగాణ-పర్ని(చందూర్)


పట్టభద్రులు ఆలోచన చేసి ఓటు వేయాలని పీఏసీఎస్ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్ కోరారు. మంగళవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల సమస్యలపై, నిరుద్యోగులు కోసం నిత్యం పోరాటం చేసే మహాశక్తి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి అని తెలిపారు. తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థికి వేసి గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల మలయ్య, గొర్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రాథోడ్ రవీందర్ నాయక్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాథోడ్ రవీందర్ నాయక్ సీరియల్ నెంబర్ 50 కేమీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు తెలంగాణ ఉద్యమ నేత రాథోడ్ రవీందర్ నాయక్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ నిరుద్యోగుల పక్షాన ఉద్యోగుల పక్షాన తెలంగాణ రావడం కోసం ఉద్యమించిన నాయకులకు కాకుండా విద్యా వ్యాపారం చేసి కోట్లాది డబ్బులు సంపాదించిన వ్యక్తులకు, అదేవిధంగా రియల్ ఎస్టేట్లో కోట్లు సంపాదించిన వ్యక్తులకు టికెట్ ఇవ్వడాన్ని ఖండించారు. యూనివర్సిటీలలో అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకులాల్లో నాణ్యమైన విద్య, భోజనం సౌకర్యాలు, వసతి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి అన్ని ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేసే విధంగా నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకుడు దరావ సురేష్ నాయక్, బీసీ నాయకుడు రాజు యాదవ్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయసాయి ప్రాథమిక పాఠశాల 25వ వార్షికోత్సవం



డ్యాన్సుతో అలరిస్తున్న చిన్నారులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని విజయసాయి ప్రాథమిక పాఠశాల 25వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బోధన్ కోర్టు న్యాయమూర్తి శేషతల్పసాయి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలపై సంపూర్ణ బాధ్యత వహించి వారు సన్మార్గంలో పయనించేలా చూడాలన్నారు. అలాగే పాఠశాలలో బోధించిన అంశాలను ఇంటికి వెళ్లిన తర్వాత కనీసం కొంత సమయం పిల్లలతో వెచ్చించి పునశ్చరణ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, సీఐ వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్వి, చక్రవర్తి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కల్పన, మేనేజర్ రాజశేఖర్, సువర్చల, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

60 వేల మంది ఉద్యోగులతో సిల్వర్ జూబ్లీ

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ఉద్యోగుల సమస్యలపై త్వరలో ఎల్బీ స్టేడియంలో 60 వేల మంది ఉద్యోగులతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని దీనికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించినట్టు టీఎన్జీవో, ఉద్యోగుల సంఘం జేఏసీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంఘం ఏర్పడి 80 సంవత్సరాలు పూర్తి చేసుకుంటదనీ, ఈ సంఘం నిజం కాలంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అప్పుడు సర్కారీ మూలాకత్ యూనియన్ పేరుతో స్థాపించినట్టు గుర్తుచేశారు. ప్రస్తుతం 26 సంఘాలతో జేఏసీ ఫోరంగా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్యదర్శి నాగరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ చక్రధర్, కోశాధికారి శేఖర్, నిజాంబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వకముందే, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్ల పేరిట విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న దారుణాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారుల అండదండలతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారం నిర్వహించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ విధమైన ఫీజు దోపిడిని అరికట్టాలని, నిర్బంధంగా నడుస్తున్న విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ విద్యాసంస్థలు పెద్ద నగరాల్లోని ప్రధాన కూడళ్లలో భారీ హెూర్డింగ్‌లు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ముందస్తుగా అడ్మిషన్లకు పాల్పడుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేలా మాయ మాటలు చెప్పి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ విధంగా విద్యా వ్యవస్థను లాభాల కోసం దోచుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ముందస్తు అడ్మిషన్లు చేపట్టే విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టం తీసుకురావాలని, గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, సుభొద్,కుశాల్, నవీన్ కృష్ణ, అంజత్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వర ఆలయ నూతన పూజారిగా కార్తీక్ స్వామి

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని పేట్ సంగం గ్రామంలోని ప్రముఖ దేవాలయం శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం ఈ ఆలయ నూతన పూజారిగా మఠం కార్తిక్ స్వామిని నియమించారు. కార్తిక్ స్వామిని గ్రామస్తులందరు సన్మానం చేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ రాబోయే మహాశివరాత్రి వేడుకలని ఘనంగా నిర్వహించడానికి సంబంధిత కార్యాచరణ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షత్రియ పాలిటెక్నిక్ కళాశాలలో ఫేర్‌వెల్ సంబురాలు



డ్యాన్సులతో అలరిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని క్షత్రియ పాలిటెక్నిక్ కళాశాల ఫేర్వెల్ డే ఉత్సవాలను తిరుమల గార్డెన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, కళాశాల ట్రేజరర్ గంగాధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో పాటు భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ.. 'మన కళాశాలలో ఎంతో భావోద్వేగభరితమైన రోజు అని తెలిపారు. ముగింపు విద్యార్థులకు వీడ్కోలు పలికే ఈ సందర్భం అందరికీ మధురమైన జ్ఞాపకాలతో కూడినదని పేర్కొన్నారు. మీరందరూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ కళాశాలలో అద్భుతమైన విద్యా ప్రయాణాన్ని సాగించారు. కళాశాలలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలు, అనుభవాలు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఎంతో ఉపయోగపడతాయి.' అని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు లావణ్య, శ్రావణి స్వాగత నృత్యాలతో ప్రారంభమైన వేడుకలు మొత్తం 28 అంశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అందరినీ ఆకట్టుకున్నాయి. నృత్యం, పాటలు, నాటక ప్రదర్శనలు ఇతర కళా ప్రదర్శనలు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. గత మూడు సంవత్సరాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కె.పాండే, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్, పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ సుజిత్ కుమార్, ఉపాధ్యాయ బృందం, వివిధ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

ముస్తాబైన చేపూర్ రాజరాజేశ్వర స్వామి దేవాలయం

నవతెలంగాణ-ఆర్మూర్


కళాబృందం నృత్యాలు

శివరాత్రి వేడుకలకు మండలంలోని చేపూర్ గ్రామ రాజరాజేశ్వరస్వామి దేవాలయం ముస్తాబైంది. గత శనివారం నుంచి ప్రారంభమైన కార్యక్రమాలలో భాగంగా గణపతి గౌరీ, నవగ్రహాల పూజతో పాటు 108 కలశాలతో వరుణ దేవుని ఆహ్వాన పూజ, మాడవీధులలో బోనాల, పోతరాజులతో స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. నేడు శివపార్వతుల కళ్యాణ మహోత్సవంతో పాటు జాగరణ సందర్భంగా సోను మాస్టర్ దాము మాస్టర్ కళాబృందంచే నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం అన్నప్రసాద వితరణ కార్యక్రమం సైతం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల, గ్రామస్తుల సహాయ సహకారాలతో ముందు ముందు శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని వీడీసీ అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు.

రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మగ్గిడి గ్రామం నుంచి అమ్దాపూర్ మీదుగా నందిపేట్ మండలం వన్నెల్ కే సిద్ధాపూర్ గ్రామం వరకు సుమారు రూ.9 కోట్ల 47 లక్షల నిధులతో మంగళవారం (ఆర్అండ్బీ) రోడ్డు పనులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి పున:ప్రారంభించారు. ఈ రోడ్డు ఆగిపోవడంతో మగ్గిడి, అమ్దాపూర్, వన్నెల్, సిద్ధాపూర్ గ్రామస్తులు చాలా రోజుల నుంచి ఇబ్బందులకు గురికావడం, ఆయా గ్రామాభివృద్ధి కమిటీలు నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కలిసి రోడ్డును ప్రారంభించాలని పలుమార్లు కలిశారు. దీంతో వినయ్‌రెడ్డి సంబంధిత శాఖ మంత్రికి, అధికారులతో మాట్లాడి రోడ్డును పున:ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ సాయిబాబాగౌడ్, మండలాధ్యక్షులు చిన్నారెడ్డి, మండల నాయకులు జీవన్‌రెడ్డి, నాగరాజు, అశోక్, దేవరాజు, రాకేష్‌రెడ్డి, సిద్ధాపూర్, గంగాధర్, రాజు, వివిధ గ్రామాల వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగులు కాదు.. విభిన్న ప్రతిభావంతులు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు
- పట్టణంలోని భవిత కేంద్రం సందర్శన

నవతెలంగాణ-ఆర్మూర్


భవిత కేంద్రాన్ని సందర్శించిన ప్రతినిధులు

వికలాంగులు కాదు.. వారు విభిన్న ప్రతిభావంతులని వికలాంగ విద్యార్థులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు ప్రశంసించారు. పట్టణంలోని భవిత ప్రత్యేక అవసరాలు పిల్లల వనరుల కేంద్రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు ఏ.బాబాగౌడ్, సీహెచ్.జీవన్‌రావు, మండల విద్యాధికారి రాజగంగారాంతో కలిసి మంగళవారం సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి పీ.పద్మావతి ఆదేశాల మేరకు జిల్లాలో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాలను సందర్శిస్తున్నామన్నారు. భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సహాయక సేవలతో పాటు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ సర్వీసులు అందిస్తున్న తీరును ఐఈఆర్పీలు కిషన్, సురేష్‌తో పాటు విద్యార్థుల తల్లులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు అందిస్తున్న ట్రావెలింగ్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, స్టైఫండ్ వివరాలు తెలుసుకున్నారు. రిసోర్స్ పర్సన్‌లతో పాటు కుటుంబ సభ్యులు దివ్యాంగుల వైకల్యాన్ని ఎత్తి చూపకుండా దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని సూచించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం) సహకారంతో విద్యా బోధన చేయాలన్నారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బడి బయటి పిల్లలను బడిలో చేర్పించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వారి వెంట ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలేఖ్య, ఆపరేటర్ రఘు, మెసెంజర్ రవి, సీజీవీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్‌పై రైడ్

- మద్యం బాటిల్స్ పట్టివేత
- రూ.18,590 నగదు, బెల్ట్‌షాప్ నిర్వాహకుడు అరెస్ట్

నవతెలంగాణ-కంఠేశ్వర్


టాస్క్‌ఫోర్స్ పట్టుకున్న మద్యం బాటిల్స్

నగరంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బెల్ట్ షాప్‌పై దాడి చేసి మద్యం బాటిళ్లు, రూ.18,590 నగదు స్వాధీనం చేసుకొని నిర్వాకుడిని అరెస్టు చేసినట్టు టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం నుంచి ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు సిబ్బందితో ఓ బెల్ట్ షాప్‌పై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఆరవ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సారంగాపూర్ గ్రామంలో ఒక బెల్ట్ షాపుపై రైడ్‌చేసి కింగ్ ఫిషర్ బీర్లు 46, నాకౌట్ బీర్లు 12, రాయల్ స్టాగ్, గుడ్ డే, ఓల్డ్ అడ్మిరల్, రాయల్ గ్రీన్, ఆఫీసర్ ఛాయిస్, మెక్ డొనల్డ్, మ్యాజిక్ మోమెంట్, విస్కీ బాటిల్స్ మొత్తం నగదు విలువ రూ.18,590 గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపు నిర్వాహకుడు జె.ప్రణయ్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం ఆరో పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

28 వరకు మార్కెట్‌కు సెలవు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

శ్రద్ధానంద్ గంజ్ మార్కెట్ యార్డుకు ఈనెల 25 నుంచి 28 వరకు వ్యాపార లావాదేవీలు ఉండవని వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేట్ సెక్రెటరీ అపర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న మహాశివరాత్రి, 27న లేబర్ హాలీడే, 28న అమావాస్య అయినందున రైతుసోదరులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను యార్డునకు అమ్మకం నిమిత్తం తీసుకురావొద్దని కోరారు. 1న శనివారం జనరల్ బిడ్డింగ్ యదావిధిగా కొనసాగించనున్నట్టు తెలిపారు. మార్చి 3 నుంచి మార్కెట్ నందు పసుపు వ్యాపార లావాదేవీలు యథావిధిగా నిర్వహిస్తామని, ఈ విషయాన్ని రైతుసోదరులు గమనించి మార్కెట్ కమిటీకి సహకరించాలని కోరారు.

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ హాజరయ్యారు. కొత్తగా ఎంపికైన నిజామాబాద్ టీజీవోస్ అధ్యక్షుడు ఆకుల కిషన్, జిల్లా కార్యదర్శి అమృతరావ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలను ఎన్నికల కోడ్ తరువాత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. ప్రభుత్వం కూడా ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నట్లు జాయింట్ యాక్షన్ కమిటీ టీజీవస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలియజేశారు. ఉద్యోగులు ఎన్నికల విధులలో పాల్గొంటారు.. కానీ ఓటు హక్కు వినియోగించుకోరు అనే అపవాదును తొలగించుకొనేందుకు తప్పకుండా అందరూ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వందశాతం వినియోగించుకోవాలని రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరావు, దేవిసింగ్, దండుస్వామి, రామస్వామి, తదితర జిల్లా గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొన్నారు.

సికింద్రాపూర్‌లో నంది విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో నంది విగ్రహ ప్రతిష్టాపన చేసినట్టు అప్పల అరుణ్ కుమార్ తెలిపారు. గ్రామంలో పై భాగాన శివాలయం ఉండడంతో కింది భాగాన నంది విగ్రహాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుంచాల రాజు, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, మాజీ ఉప సర్పంచులు సంతోష్, జగదీష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడాలి

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

వైద్యుల సూచనలు సలహాలు పాటించి మందులు వాడాలని రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి సూచించారు. మంగళవారం ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్, హెల్త్ సూపర్వైజర్ మంజూర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి సౌజన్య ఉపాధి హామీ పనులు పరిశీలించారు. గ్రామంలో అర్హులైన వారు ఉపాధి హామీ పనులకు హాజరుకావాలని, కొలతల ప్రకారం తవ్వకాలు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల హాజరు శాతాన్ని పరిశీలించి 100% పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

రెండు గ్రామాలను సందర్శించిన ఏపీడీ వామన్ రావు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్ తుమ్మెద తాండూర్ గ్రామాలను మంగళవారం రోజు ఏపీడి వామన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పశువుల పాకలను, నర్సరీ లను ఆయన పరిశీలించారు. మండల వ్యాప్తంగా చేపడుతున్న పనులను ఆయన ఎంపీడీవో ప్రభాకర్ చారిను ఈసీ స్థాయిలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ , పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

- ఒకరికి గాయాలు

నవతెలంగాణ-రెంజల్



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందగా.. ఒకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని కందకుర్తి చెక్‌పోస్టు వద్ద చోటుచేసుకుంది. ఎస్ఐ ఈ.సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. సాటాపూర్ గ్రామానికి చెందిన గంగారాం (55), డొంకెన లడ్డు మహారాష్ట్రలోని ధర్మాబాద్‌లో భజనకు సంబంధించిన డోలు మరమ్మతులు చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో కందకుర్తి చెక్‌పోస్టు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో మస్కూర్ గంగారం అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితులను సమీక్షించి గాయపడిన డొంకెన లడ్డును 108లో ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కారును ఢీకొన్న కంటైనర్

- కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా ఘటన
- తృటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-బాల్కొండ


ధ్వంసమైన కారు

కుంభమేళా నుంచి తిరిగి వస్తున్న కారును ఓ కంటైనర్ వాహనం వెనుక వైపు నుంచి ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. నేషనల్ హైవే 44 బాల్కొండ శివారు హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం ఈ రోడ్డు ప్రమాదం సంభవించింది. కర్నూలు జిల్లాకు చెందిన కొందరు కారులో కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న కంటైనర్ వాహనం వెనుక వైపు నుంచి కారును ఢీకొట్టింది. ఈ ఘటనతో కారు రోడ్డు మధ్యలోని డివైడర్‌లో వెళ్ళి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కారులో ఉన్న నలుగురు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో కారు ధ్వంసమయ్యింది. ప్రమాదానికి కారణమైన కంటైనర్, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు రోజుల పాటు మద్యం బంద్

- వర్ని ఎస్ఐ రమేష్

నవతెలంగాణ-వర్ని

ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి మండలాలో ఉన్న కల్లు బట్టీలు, బెల్ట్‌షాప్‌లు బంద్ చేయాలని ఎస్ఐ రమేష్ ఆదేశించారు. ఎన్నికల కోడ్‌కు వ్యతిరేకంగా మద్యం షాప్‌లు నడిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కంఠేశ్వర్ కల్లు డిపో నిర్వాహకుడు అరెస్ట్

- 1000 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో కల్లు డిపో నిర్వహకుడిని అరెస్టు చేసి, 1000 లీటర్ల కల్లును టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్ సింధు శర్మ ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు టాస్కోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠేశ్వర్‌లోని కల్లు డిపో నందు 1000 లీటర్ల కల్లును, డిపో నిర్వాహకుడు బండారు రవి గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నామని టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య తెలిపారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం మూడవ టౌన్ పి.ఎస్ ఎస్సైకి అప్పగించామన్నారు.

డ్రయినేజీ విషయంలో గొడవ.. కత్తితోదాడి

నవతెలంగాణ-మద్నూర్

ఇంటిముందు ఉన్న మురుగు కాలువ విషయంలో చోటుచేసుకున్న గొడవ.. కత్తిపోట్లకు దారితీసింది. ఈ ఘటన మద్నూర్ మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. మద్నూర్ లో వారి ఇంటి వద్ద మురుగు కాలువ విషయంలో పండరి, మాణిక్ ఇద్దరి మధ్య గొడవ జరిగింది. పెద్దమనుషులు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. మంగళవారం మధ్యాహ్నం గ్రామ సమీపంలో ఉన్న లక్ష్మమ్మ ఆలయం వద్ద ఉన్న పండరిపై మాణిక్ కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై విజయ్ కొండ ఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితుడు పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్/రెంజల్


మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ప్రభుత్వానికి, పట్టభద్రులకు సమన్వయం చేసే విధంగా ఉండాలంటే నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే 55 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. 2008 డీఎస్సీకి సంబంధించి కోర్టు వివాదాన్ని సైతం ప్రభుత్వం పరిష్కరించినట్టు, ఉపాధ్యాయ కొలువులు సైతం 1400 వచ్చినట్టు వివరించారు. ఇందులో మన జిల్లాలోనే ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చినాయని, ఐటీహబ్‌లో పూర్తిస్థాయి ఉద్యోగాలకు ముఖ్య మంత్రి కృషి చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాకు మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు పట్టణంలోని పిప్రి జూనియర్ కళాశాల పక్కన 25 ఎకరాల స్థలం ఏర్పాటుకు అనువుగా ఉందని అన్నారు. ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్టభద్రులు గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి మార చంద్రమోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ ఇట్టెం జీవన్, కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, తాజా మాజీ కౌన్సిలర్లు పొద్దుటూరి మురళీధర్‌రెడ్డి, ఇట్టెడి నర్సారెడ్డి, చాలా ప్రసాద్, ఆకుల రాము, పెర్కిట్ సొసైటీ చైర్మన్ పెంట భోజారెడ్డి, శేఖర్‌రెడ్డి, చిట్టి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రమైన రెంజల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రెంజల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం గ్రామంలోని ప్రతి ఓటర్లు కలిసి వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, నాగభూషణం రెడ్డి, జి సాయి రెడ్డి, ధనుంజయ్, సాయిబాబా గౌడ్, కురుమే శ్రీనివాస్, సాయగౌడ్, ఆసాని అనిల్, బోడిగ రవి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనతో ముందుకు సాగాలి

- మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్
- విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-బాల్కొండ


డ్యాన్సులతో అలరిస్తున్న విద్యార్థులు

లక్ష్య సాధనతో ముందుకు సాగాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ.. పదవ తరగతి.. విద్యార్థులకు జీవితంలో తొలి మెట్టు అని అన్నారు. క్రమశిక్షణతో విద్యా విలువలను, మెలకువలను ఉపాధ్యాయుల నుంచి నేర్చుకోవాలని, కలలు కని వాటిని సాకారం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పది పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్య సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే తల్లిదండ్రుల ఆశాజ్యోతులు విద్యార్థులేనని వారి ఆశయాలను సాకారం చేయాల్సిన గురుతర బాధ్యత విద్యార్థులపై ఉందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ పాఠశాలకు ఏదో ఒకరోజు ముఖ్య అతిథిగా రావాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు

- రేంజ్ అధికారి రవి మోహన్ భట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి


మాట్లాడుతున్న రేంజ్ అధికారి

ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అన్నారు. మంగళవారం ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సెక్షన్, బీట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండా కాలంలో రహదారి వెంట రాకపోకలు సాగించే సమయంలో కొందరు బీడిలు, సిగరెట్లు తాగి అగ్గి ఆరక ముందే పడేస్తుంటారని, ఇంకొందరు బీడీ ఆకు కోసం కావాలనే పచ్చని అడవికి అగ్గి పెడతారని అలాంటి వారిపై నిఘా పెట్టాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అటవీ అధికారులు తమ తమ పరిధిలో స్పాట్‌లను గుర్తించాలని, అలాంటి చోట్ల ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. ఎక్కడైనా ప్రమాదవశాత్తు అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నా రేంజ్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఫైర్ బ్లోవర్‌తో మంటలను ఆర్పేవిధంగా అలర్ట్‌గా ఉండాలని సూచించారు. అటవీ భూములు కబ్జా కాకుండా చుడాలని పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మొరం తరలిస్తే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో ఉన్న జంతువులను, పక్షులను వేటాడటం నేరమని, ప్రజలు అటవీ శాఖ అధికారులకు సహాయ సహకారాలు అందజేస్తూ అటవీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సెక్షన్ అధికారులు అతిఖ్, రాజేశ్వర్, బగిలి శ్రీకాంత్, రేంజ్ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన సెక్షన్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

సైన్స్ సంబురాల్లో ఏర్గట్ల ఉపాధ్యాయునికి ద్వితీయ బహుమతి

నవతెలంగాణ-ఏర్గట్ల

ఈ నెల ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిజామాబాద్‌లోని నిర్మల హృదయ హైస్కూల్‌లో, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్గట్ల జడ్పీహెచ్ఎస్‌లో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గాండ్ల రాజశేఖర్ టీఎల్ఎం అనే విభాగంలో పాల్గొని తన ప్రదర్శనను ఇవ్వడంతో ఆయన ద్వితీయ బహుమతి గెలుపొందినట్లు ఏర్గట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్‌ను అభినందించారు.

విద్యార్థిని సన్మానించిన వీసీ

నవతెలంగాణ-సదాశివనగర్


విద్యార్థులను అభినందిస్తున్న వీసీ

గురుకుల మహిళా డిగ్రీ కాలేజీకి చెందిన విద్యార్థిని బి. మానస జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికై శిబిరమును పూర్తి చేసినందుకు మంగళవారం తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి సన్మానించారు. బి.మానస ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతుంది. విద్యార్థికి ఈ గౌరవం దక్కినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సి. శోభరాణి, వైస్ ప్రిన్సిపాల్స్ మీనా,శ్రావణి, అధ్యాపక బృందం,ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ అభినందనలు తెలిపారు.